

కోట్లు నష్టపోయాం... ఐదేళ్లు ఇబ్బందులుపడ్డాం

అమలాపురం నాయకత్వం తీరుకు నిరసనగా వాసంశెట్టి సుభాష్ సహా పలువురు వైసీపీకి రాజీనామా...

5లో



బండారులంకలో నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్ర భవనం

భూములు లేనిచోట

ఆర్బీకేలు!

అగ్రికల్చర్ అసిస్టెంట్లు కూడా నియామకం

అమలాపురం రూరల్, జనవరి 17: సచివాలయానికి ఒక రైతు భరోసా కేంద్రం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా ఆర్బీకేల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. చాలాచోట్ల నిర్మాణాలు ఇంకా వివిధ దశల్లో వుంటే, పూర్తయిన భవనాలను ఇంతవరకు ప్రారంభించని పరిస్థితి. అమలాపురం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఈదరపల్లి గ్రామంలో రెండు సచివాలయాలు ఉన్నాయి సచివాలయం-2లో రైతు భరోసా కేంద్రం నిర్మాణం పూర్తయింది. ఈ గ్రామంలో మొత్తం 50 ఎకరాల సాగు భూమి కూడా లేదు. కానీ ఇద్దరు అగ్రికల్చర్ అసిస్టెంట్లను నియమించారు. ఒక సచివాలయం పరిధిలో అయితే రెండు పదుల వ్యవసాయ భూమి కూడా లేదు. దీంతో ఇటీవల ఎ.వేమవరప్పాడులో పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంటు సస్పెండ్ కావడంతో ఈదరపల్లిలో పనిచేస్తున్న అసిస్టెంటును ఆ గ్రామానికి పంపించారు. గ్రామంలో విస్తరిస్తున్న లే-అవుట్‌లతో భవిష్యత్తులో ఆ కాస్త భూమి కూడా సాగుకు మిగిలే పరిస్థితి కనిపించట్లేదు. ఇక అదే గ్రామాన్ని ఆనుకుని ఉన్న బండారులంకలో మూడు సచివాలయాలు ఉండగా... మూడు ఆర్బీకేల నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఈ గ్రామంలో మొత్తం వ్యవసాయ భూమి రెండు వందల ఎకరాలు ఉండగా అది మొత్తం సచివాలయం-2 పరిధిలోనే ఉంది. ఇక్కడ కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం రోజురోజుకీ పెరిగి భవిష్యత్తులో వ్యవసాయ భూమి నామమాత్రంగా మిగిలే పరిస్థితి ఏర్పడింది. ఇక మిగిలిన సచివాలయాల పరిధిలో కొంతమేర మాత్రమే ఉద్యానవన సాగు జరుగుతోంది. దీంతో మిగిలిన రెండు ఆర్బీకేల పరిధిలో ధాన్యం కొనుగోళ్లు ఉండవు. ఎరువుల అమ్మకాలు అంతంతమాత్రంగాను, వ్యవసాయ భూములున్న ప్రాంతాల్లోను, వ్యవసాయ సాగు భూములు లేని ప్రాంతాల్లో ఆర్బీకేల నిర్మాణం ఏమిటని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన ఉన్నతాధికారులు అగ్రికల్చర్ అసిస్టెంట్ల బదిలీలను నిలుపుదల చేశారు. గత ఏడాది జూలైలో సచివాలయ పరిధిలో ఉద్యోగులకు బదిలీల సదుపాయం కల్పించినా అగ్రికల్చర్ అసిస్టెంట్లకు మినహాయింపు ఇచ్చారు. ఉన్నతాధికారులు ముందుచూపు లేకుండా ఆర్బీకేల నిర్మాణం చేపట్టగా అసలు వ్యవసాయ భూములు లేని ప్రాంతాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్లను నియమించడం ఏమిటో అని ఆయా గ్రామాల ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

“ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వం పంట పంటకూ మార్పులు చేస్తూ వస్తోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సొసైటీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు జరిగేవి. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చివరి ఆర్థిక సంవత్సరంలో మొదటి పంటకు ధాన్యం కొనుగోళ్లలో ప్రత్యేక రిక్రూట్‌మెంట్ ద్వారా మూడు విభాగాల్లో రెండు నెలలు పనిచేసేలా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సిబ్బందిని నియమించింది. అయితే భవిష్యత్తులో ఏదో ప్రయోజనం కలుగుతుందని ఉద్యోగంలో చేరిన వారికి రెండు నెలలు పూర్తయిన తర్వాత జీతాలివ్వలేదు. సంక్రాంతి పండుగకు జీతాలు వస్తాయని ఆశగా ఎదురు చూసినప్పటికీ నిరాశే మిగిలింది. ఈ మార్పులతో రైతులకు కూడా ఒరిగిందేమీ లేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ”



పి.గన్నవరం మండలంలో వ్యవసాయ సిబ్బందితో పాటు ధాన్యం కొనుగోలులో పాల్గొన్న తాత్కాలిక సిబ్బంది

జీతాలేవీ!

- ధాన్యం కొనుగోళ్లకు జిల్లావ్యాప్తంగా 340 రైతు భరోసా కేంద్రాల్లో తాత్కాలిక సిబ్బంది నియామకం
- రెండు నెలలు పని చేసేందుకు ఒప్పందం
- సంక్రాంతి పండక్కీ అందని వేతనాలు

పి.గన్నవరం, జనవరి 17: కోనసీమ జిల్లావ్యాప్తంగా మొదటి పంటకు సంబంధించి దాదాపు 370కి 340 ఆర్బీకేల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 2,18,600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు అధికారులు చెప్తున్నారు. ఇందుకు గాను ప్రత్యేక ప్రక్రియ ద్వారా ఒక్కో రైతు భరోసా కేంద్రానికి ముగ్గురు చొప్పున 720 మందిని రెండు నెలల పాటు పని చేసేందుకు నియమించారు. వీరిలో టెక్నికల్ అసిస్టెంటుకు రూ.15వేలు, డేటా ఎంట్రీ ఆపరేటరుకు రూ.12వేలు, హెల్పరుకు రూ.9వేలు ఇచ్చేందుకు నిర్ణయించారు. భవిష్యత్తులో మేలు చేకూరే అవకాశం ఉందని భావించి తాత్కాలిక ఉద్యోగాలకు నిరుద్యోగులు పోటెత్తారు. తీరా క్షేత్రస్థాయిలోకి వచ్చాక కొంత మంది ఉద్యోగులు వెనుదిరిగారు. దీంతో ఖాళీలు ఏర్పడిన చోట ఆయా మండలాల వ్యవసాయ అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నారు. ఇంత పకడ్బందీగా నియమించిన తాత్కాలిక సిబ్బందికి రెండు నెలలు దాటినా ఇప్పటివరకూ జీతాల ఊసేలేదు. జనవరి నెలలో పలుచోట్ల తాత్కాలిక సిబ్బంది ఇంకా పని చేస్తూనే ఉన్నారు. ఇటీవలే వారి వద్ద నుంచి బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించినట్టు సమాచారం. రెండు నెలల పాటు సమయంతో సంబంధం లేకుండా కష్టపడి పని చేశామని, సంక్రాంతికైనా జీతాలు



ఇస్తారని ఆశగా ఎదురు చూశామని వారు వాపోయారు.

గతంలో సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించి వారికి కమీషన్ రూపంలో డబ్బులు చెల్లించేవారు. ఆ కమీషన్‌తో తాత్కాలిక సిబ్బందికి జీతాలు చెల్లించేవారు. ప్రస్తుతం ప్రభుత్వం సొసైటీకి క్వింటాలుకు రూ.31.25 చెల్లిస్తోంది. దాంట్లో రూ.25 హమాలీ చార్జీ కింద రైతులకు చెల్లించి మిగిలిన రూ.6.25ను సొసైటీలకు ఇస్తోంది. ఈ మొత్తంలోంచే సిబ్బందికి రెండు నెలల జీతాలు చెల్లించాల్సి వుంది. కాగా కొన్ని సొసైటీల పరిధిలో ధాన్యం కొనుగోళ్లు తక్కువగా ఉండటంతో సిబ్బందికి జీతాలిచ్చేందుకు కమీషన్ కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తాత్కాలిక సిబ్బందికి జీతాలు ఎలా చెల్లించాలని సొసైటీల్లో చర్చ నడుస్తోంది.

మరోవైపు కొత్త జిల్లాలు ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ధాన్యం కొనుగోలు నిమిత్తం సొసైటీలకు రావల్సిన కమీషన్లలో ఇంకా బకాయిలున్నట్టు తెలిసింది. ప్రభుత్వం కొద్దికొద్దిగా కమీషన్ విడుదల చెయ్యడంతో సొసైటీలు ఇబ్బంది పడుతున్నాయి. కాగా ప్రస్తుతం కూడా సొసైటీలనే తాత్కాలిక ఉద్యోగుల జీతాలు చెల్లించాలని సంబంధిత అధికారులు చెప్తున్నట్టు సమాచారం.

సహకార సంఘాల ద్వారా జీతాలు చెల్లించే చర్యలు

ఎ.రాధాకృష్ణ, జిల్లా సహకార అధికారి

పౌరసరఫరాల శాఖ అధికారుల సూచన మేరకు సహకార సంఘాల ద్వారా తాత్కాలిక సిబ్బందికి జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆయా మండలాల్లో తాత్కాలిక సిబ్బంది ఎన్ని రోజులు ఏ ఆర్బీకేలో పనిచేశారో వ్యవసాయ అధికారుల నుంచి డ్యూటీ సర్టిఫికెట్లు తీసుకుంటాము. ఆ మేరకు జీతాలు ఇచ్చేలా సొసైటీలకు ఆదేశాలు జారీ చేస్తాం. ప్రస్తుతం మండలాల్లో ఆర్బీకేలు, సిబ్బంది వివరాలు సేకరిస్తున్నాం.





ఐసీడీఎస్ అమలాపురం ప్రాజెక్టు కార్యాలయం ఎదుట షోకాజ్ నోటీసులతో అంగన్‌వాడీల నిరసన (ఎడమ) ముమ్మిడివరంలో దీక్షా శిబిరంలో అంగన్‌వాడీ టీచరుకు సీమంతం (పైన)

అలుపెరుగని పోరాటం

- 37వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె
- షోకాజ్ నోటీసులకు సమాధానాలతో నిరసన...

అమలాపురం టౌన్, జనవరి 17: జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 37వ రోజుకు చేరుకుంది. అమలాపురం కలెక్టరేట్ ఎదుట దీక్షా శిబిరం కొనసాగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంగన్‌వాడీల సంఘం జిల్లా కోశాధికారి పి.అమూల్య, ప్రాజెక్టు ప్రతినిధులు కె.బేబీగంగారత్నం, ఎం.విజయలక్ష్మి, రత్నకుమారి, ఎ.సీత, దైవకృప, పార్వతి, పరిపూర్ణ, మణిమాల, సుశీల నాయకత్వం వహించారు.

అధికారులు జారీ చేసిన షోకాజ్ నోటీసులకు సమాధానం ఇస్తూ అంగన్‌వాడీలు తాము సిద్ధం చేసుకున్న ప్రతులతో బుధవారం సాయంత్రం ఐసీడీఎస్ అమలాపురం ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. విధులు, బాధ్యతలు విస్మరించి ఉద్యోగం చేయట్లేదన్న ఆరోపణ పూర్తి అవాస్తవమన్నారు. జగన్ ఇచ్చిన హామీలనే అడుగుతున్నాం తప్ప తాము కొత్తగా ఏమీ కోరట్లేదన్నారు. నాలుగేళ్లలో నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బియ్యం కిలో రూ.25 నుంచి రూ.60 వరకు పెరిగిందన్నారు. ఈ విధంగా కరువుభత్యం లెక్కకడితే ప్రభుత్వం అదనంగా రూ.3,630 చొప్పున చెల్లించాలసి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం యూనియన్ నాయకులతో తక్షణం చర్చించి సమ్మె విరమణకు సహకరించాలని కోరారు. కాగా షోకాజ్ నోటీసుల సమాధాన పత్రాలను గురువారం స్వీకరిస్తానని సీడీపీవో చెప్పడంతో అంగన్‌వాడీలు వెనుదిరిగారు. ఒకవేళ ఆ పత్రాలను తీసుకోకపోతే ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అతికించి వెళ్లిపోతామని స్పష్టం చేశారు.



గొల్లవిల్లి హైస్కూలు 1995-96 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల సమ్మేళనం

గురుశిష్యుల అ'పూర్వ' కలయిక

ఉప్పలగుప్తం, జనవరి 17: అది పూర్వ విద్యార్థుల సమ్మేళనం కాదు. గురుశిష్యుల అపూర్వ కలయిక. 1995-96 టెన్త్ విద్యార్థులు బుధవారం తాము చదువుకున్న గొల్లవిల్లి ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు. ఇందులో ప్రత్యేకత ఏముంది అనుకుంటున్నారా?? ఒకప్పుడు పాఠాలు చెప్పిన గురువుల్లో ప్రస్తుతం కొందరు విశ్రాంతి తీసుకుంటుంటే, మరికొందరు వేరే శాఖల్లో ఉద్యోగులుగా ఉన్నారు. శిష్యుల పిలుపు అందుకుని సుదూర ప్రాంతాల నుంచి వచ్చి తమ గతాన్ని పరస్పరం పంచుకున్నారు. గురువులే తమ శిష్యుల గురించి గర్వంగా చెప్పుకున్నారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా సేవలందించి ప్రస్తుతం అమలాపురం ప్రత్యేక కోర్టు జడ్జిగా ఉన్న పీవీ ప్రసాదరావు, అర్జున అవార్డు గ్రహీత సాత్విక్ సాయిరాజ్ తల్లిదండ్రులు రంకిరెడ్డి కాశీవిశ్వనాథం-రంగమణితో పాటు ఇతర శాఖల్లో ఉన్న ఉద్యోగులు తమ శిష్యులు తమను గుర్తుంచుకుని ఆహ్వానించడమే నిజమైన సత్కారమని ఆనందపడ్డారు. గురువులను శిష్యులు సత్కరిస్తే, గురువులు శిష్యులను ఆశీర్వదించారు. కాగా తమలో పేదరికం అనుభవిస్తున్న సహచర కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించాలని విద్యార్థులు తీర్మానించారు. చిక్కం భీమేష్, నిమ్మకాయల కన్నా, మద్దింశెట్టి సురేష్, చీకట్ల వెంకయ్యనాయుడు, గనిశెట్టి సీతామహాలక్ష్మి, ఆకుల సూర్యనారాయణమూర్తి, కాట్రు రాజన్‌నాగేంద్ర ఆధ్వర్యం వహించారు.



గురువు మోటూరి సుబ్రహ్మణ్యాన్ని సత్కరిస్తున్న విద్యార్థులు

20న తెలుగుదేశం పిలుస్తోంది... రా.... కదలిరా...!

మండపేట, జనవరి 17: మండపేట పట్టణంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 20న పాల్గొనే 'టీడీపీ పిలుస్తోంది... రా కదలిరా' బహిరంగ సభా ఏర్పాట్లను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, సభ నిర్వహణ ఇన్చార్జి, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ స్పీకర్ రెడ్డి సుబ్రహ్మణ్యం బుధవారం పరిశీలించారు. మండపేట-ఆలమూరు రోడ్డులోని సభా స్థలితో పాటు పార్కింగ్, హెలికాప్టర్ దిగే ప్రదేశాలను వారు చూశారు. కోనసీమలోని అన్ని నియోజకవర్గాల నుంచి టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలను భారీ సంఖ్యలో సమీకరించేందుకు నిర్ణయించారు. సంక్రాంతి పర్వదినాలు ముగియడంతో సభను విజయవంతం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. తద్వారా సత్తాచాటాలని రెండు పార్టీల నేతలు భావిస్తున్నారు. పరిశీలనలో మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, టీడీపీ మండపేట మండల శాఖ అధ్యక్షుడు యరగతపు బాబ్జీ తదితరులు వున్నారు.



బహిరంగ సభా స్థలిని పరిశీలిస్తున్న వేగుళ్ల, రామకృష్ణారెడ్డి, రెడ్డి సుబ్రహ్మణ్యం



కలెక్టరేట్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

అంబేడ్కర్ ఆలోచనా విధానాలు అనుసరణీయం

కలెక్టర్ హిమాన్షు శుక్లా ... విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ విజయవంతానికి పిలుపు

అమలాపురం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానాలు అనుసరణీయమని, యువతకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. అంబేడ్కర్ సేవలు గుర్తుండిపోయేలా విజయవాడలో 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఈ నెల 19న సీఎం జగన్ ఆవిష్కరించనున్నారు. ఇందులో భాగంగా బుధవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు, అంబేడ్కర్ సంక్షేమ సంఘ ప్రతినిధులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, రుగ్మతలను రూపుమాపేందుకు అంబేడ్కర్ ఎంతో పాటుపడ్డారన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లను రాజ్యాంగంలో పొందుపర్చారన్నారు. అటువంటి మహనీయుని కాంస్య విగ్రహాన్ని విజయవాడలో 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.400 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. 19న జరిగే విగ్రహావిష్కరణకు వెళ్లేందుకు జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి 15 బస్సుల వంతున ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉచితంగా కల్పించామన్నారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారులుగా ఎంపీడీవోలు వ్యవహరిస్తారన్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, సాంఘిక సంక్షేమ శాఖ సాధికారత అధికారిణి పి.జ్యోతిలక్ష్మీదేవి, హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కాశి బాలమునికుమారి, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, జడ్పీటీసీలు పందిరి శ్రీహరి, గెడ్డం సంపదరావు, మట్టా శైలజ, దళిత సంఘ నాయకులు జంగా బాబూరావు, డీబీ లోక్ తదితరులు పాల్గొన్నారు.



ఓడలరేవు తీరం... జన సంద్రం

అల్లవరం, జనవరి 17: మండలంలోని ఓడలరేవు సాగర తీరం బుధవారం జనసంద్రమైంది. సంక్రాంతి సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వచ్చిన వారు తీరంలో కుటుంబసభ్యులతో సరదాగా గడిపారు. యువతీ, యువకులు సముద్ర కెరటాలతో పడి స్నానాలు చేశారు. సుమారు ఏడు వేల మందికి పైగా తీరాన్ని సందర్శించినట్టు సమాచారం.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14/ఎ, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్ 2),భవనం సంఖ్య 02,బీరం క్యూ పార్క్,జనరల్ 4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము తేది. 25.01.2024 నాడు వేలం వేస్తాము. ఈ వేలంలో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
MLKPMPJ2307270001	UMA MAHESWARARAO MEDICHARLA	RAZOLPJ2307210001	SASI PREETHAM JONNALA
MMDVMPJ2307050006	AYYANNA POLISETTI	RVPLMPJ2307010002	RAMESH TADEPALLI
MMDVMPJ2307220001	SUBRAHMANYAM KANCHI	RVPLMPJ2307240002	DORABABU VEERAVALLI
MMDVMPJ2307060006	SRINIVASA RAO ABBADASULA	RVPLMPJ2307010001	RAMESH TADEPALLI
RAZOLPJ2307050003	SATYANARAYANA MURTHY BONAM	RVPLMPJ2307270002	SIDDAMSETTI RAMA LAKSHMI
		RVPLMPJ2307190001	ACHUTARAO VEERAVALLI
		KKNDAPJ2307190001	VENKATESH YEKULA

క్రింద ఉదహరించిన చిరునామా వద్ద వేలం వేయడం జరుగుతుంది: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, రెండవ అంతస్తు,కోటిపల్లి బస్టాండ్ఎదురుగా, ఇన్నీస్‌పేట, రాజమండ్రి, 533101.వేలం సమయం:11.00 AM

మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ టి.రఘు రామరాజు ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 17.01.2024 సం/- అధీకృత అధికారి
స్థలం: రాజమండ్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కోట్లు నష్టపోయాం... ఐదేళ్లు ఇబ్బందులు పడ్డాం

- అమలాపురంలో వైసీపీకి పలువురు రాజీనామా
- స్థానిక నాయకత్వం తీరుపై అసహనం



వైసీపీకి రాజీనామా చేసిన లేఖను చూపిస్తున్న వాసంశెట్టి సత్యం, కుటుంబ సభ్యులు

అమలాపురంటౌన్, జనవరి 17: 'వైసీపీలో చేరి కోట్లు నష్టపోయాం... పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాం. కేసుల్లో ఇరుక్కున్నాం. మళ్లీ ఆదే నాయకుడిని ఎమ్మెల్యే అభ్యర్థిగా తీసుకురావడానికి యత్నిస్తున్నారు' అంటూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా అమలాపురం పట్టణానికి చెందిన యువ నాయకుడు వాసంశెట్టి సుభాష్ సహా పలువురు వైసీపీకి రాజీనామా చేశారు. అమలాపురంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుభాష్, అతని తండ్రి, మాజీ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సొంత ధనాన్ని వెచ్చించి వైసీపీ అభ్యర్థుల విజయంకోసం రేయింబవళ్లు కష్టపడ్డామన్నారు. ఏడాదిన్నర కాలంగా స్థానిక నాయకత్వం కారణంగా ఎన్నో ఇబ్బందులకు గురయ్యామన్నారు. పార్టీ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే తమతో పాటు ఎందరినో అల్లర్ల కేసులో అక్రమంగా ఇరికించారన్నారు. సమస్యను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తామన్నారు. ఇబ్బంది పెట్టే నాయకులకు టిక్కెట్టు ఇవ్వవద్దని ఆ రోజే స్పష్టంగా చెప్పామని, అయినప్పటికీ ఆ అభ్యర్థికే టిక్కెట్టు కేటాయిస్తారని ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. స్థానిక నాయకత్వంవల్ల ఎన్నో ఇబ్బందులుపడ్డాం. అమలాపురం అల్లర్ల కేసుల్లో 325 మంది బాధితులు అనుకుంటున్నారు. వేలాది మంది ఊరు విడిచి వెళ్లిపోయారని గుర్తు చేశారు. అల్లర్ల కేసులో అన్ని సామాజికవర్గాల వారిని ఇరికించారు' అని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు దళిత సామాజిక వర్గానికి చెందిన గెద్దాడ వెంకటేశ్వరావు ఏడాదిన్నరగా బెయిల్ పొందలేక ఇంకా జైలులోనే ఉన్నాడని వివరించారు. తన తల్లి, మున్సిపల్ కౌన్సిలర్ వాసంశెట్టి కృష్ణకుమారికి మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి ఇస్తానని నమ్మించి ఆర్థికంగా ఎంతో ఖర్చు చేయించారని సుభాష్ చెప్పాడు. చివరి నిమిషంలో చైర్‌పర్సన్ పదవి ఇవ్వకపోగా అధిష్ఠానం తమకు మంచి పదవి ఇస్తానంటే మంత్రి పినిపే విశ్వరూప్‌తో పాటు వైసీపీ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ సతీష్‌కుమార్ అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే పార్టీని వీడుతున్నట్టు ప్రకటించి రాజీనామా లేఖను చూపించారు. ఏ పార్టీలో చేరేదీ త్వరలో ప్రకటిస్తామన్నారు. తాము కూడా రాజీనామా చేస్తున్నట్టు కామనగరువు ఎంపీటీసీ గుత్తుల భవాని, ఈదరపల్లి ఎంపీటీసీ అడపా సత్తిబాబు, మొగళ్ళమూరి సర్పంచ్ రాయుడు విష్ణు, దొంగ శ్రీను ప్రకటించారు.

బంగారం దొంగ అరెస్టు

పది రోజుల్లో చోరీ కేసు చేధించిన మండపేట పోలీసులు



విలేకరులతో మాట్లాడుతున్న రామచంద్రపురం డీఎస్పీ ప్రసాద్

మండపేట, జనవరి 17: 304 గ్రాముల బంగాం చోరీ కేసును మండపేట పోలీసులు పదిరోజుల్లో చేధించారు. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ద్వారపూడికి చెందిన గాధంశెట్టి రామచంద్రమూర్తికి చెందిన బంగారం దుకాణంలో ఈనెల 6న చోరీ జరిగింది. కేసు వివరాలను రామచంద్రపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మండపేట రూరల్ పోలీసుస్టేషన్‌లో బుధవారం వెల్లడించారు. ఈఘటనలో 304 గ్రాముల బంగారం వస్తువులు ఒక వ్యక్తి అపహరించాడు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డిజిల్లా షామీర్‌పేట మండలం మాలకొపేటలో ఆనందనగర్‌కాలనీకి చెందిన 25ఏళ్ల గొట్టపు లోకేశ్ తాపి పనిచేస్తుంటాడు. ప్రస్తుతం అతడు పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం రాయిపురం గ్రామంలో ఉంటున్నాడు. అతడు ద్వారపూడిలో తాపీ మేస్త్రిగా కొంత కాలం నుంచి పనిచేస్తున్నాడు. ఈనెల ఆరో తేదీ రాత్రి ద్వారపూడికి చెందిన గాధంశెట్టి రామచంద్రమూర్తికి చెందిన బంగారం దుకాణం గోడకు కన్నం పెట్టి రూ.9లక్షల విలువైన బంగారు వస్తువులను లోకేశ్ అపహరించాడు. దుకాణం యజమాని ఫిర్యాదుతో మండపేట రూరల్ ఎస్ఐ బి.ఎస్.కృష్ణ కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలంలో లభ్యమైన ఆధారాలతో రూరల్ సీఐ కొమ్ముల శ్రీధర్‌కుమార్ విచారణ చేపట్టారు. ఈనెల 16న ద్వారపూడి రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో ఉన్న పాతమద్యం దుకాణం వద్ద నిందితుడు లోకేశ్‌ను పోలీసులు పట్టుకుని విచారించారు. నేరాన్ని అతడు అంగీక రించాడు. మొత్తం బంగారాన్ని రైల్లో తీసుకువెళ్లే పోలీసులు పట్టుకుంటా రని, ద్వారపూడి ఓవర్ బ్రిడ్జి పిల్లర్ వద్ద కొంత బంగారాన్ని పాతి పెట్టినట్టు చెప్పాడు. కొంత బంగారాన్ని విశాఖపట్నంలో విక్రయించినట్టు అతడు చెప్పాడు. పాతిపెట్టిన రూ.7.20లక్షల విలువైన 240 గ్రాముల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ తెలిపారు. పది రోజుల్లో కేసును చేధించిన మండపేట రూరల్ సీఐ శ్రీధర్‌కుమార్, మండపేటరూరల్ పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినంది ంచారు. నిందితుడిని రాజమహేంద్రవరం కోర్టులో బుధవారం హాజరుపర్చినట్టు డీఎస్పీ తెలిపారు.

రూ.25 కోట్లు గుటుక్కు

- 4 రోజుల్లో.. ఇరగ తాగేశారు
- పండక్కి పూటుగా మద్యం
- 25వేల కేసుల మందు..
- 1.20 లక్షల బీర్లు అమ్మకం
- పందెం బరుల్లో ఏరులై పారిన మద్యం



(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

పండుగ నాలుగు రోజులూ కిక్ గట్టిగానే ఎక్కింది. కోడి పందెం బరులు పెద్ద సంఖ్యలో ఏర్పాటుచేయడం.. అక్కడ మందు ఏరులై పారడంతో మందుబాబులు తెగ తాగేశారు. మొహమాటాన్ని అడ్డుపెట్టి చుట్టాల గొంతుల్లోనూ పోసేశారు. బెల్టు షాపుల్లో కూడా నిరంతరం మందు అందుబాటులో ఉండడంతో అడ్డూఅదుపూ లేకుండాపోయింది. దీంతో జిల్లాలో మద్యం అమ్మకాల కిక్కు ప్రభుత్వ ఖజానాను ఉర్రూతలూగించింది. సంక్రాంతి నాలుగు రోజుల మందు అమ్మకాలపై ఉన్నతాధికారులు ముందుగానే దృష్టి సారించారు. దీంతో మద్యం ద్వారా రెండు వారాల్లో సమకూరే సొమ్ము నాలుగు రోజుల్లోనే ప్రభుత్వ గల్లాపెట్టెలోకి వచ్చేసింది. పండుగలు, పర్వదినాల్లో మద్యానికి లోటు రాకుండా చూస్తున్న ప్రభుత్వ లక్ష్యం బాగానే నెరవేరుతోంది. మరోవైపు మద్యం ధరలను ఇష్టానుసారం పెంచేస్తూ జనాల జేబులకు పాలకులు పెద్ద చిల్లులే పెడుతున్నారు. ఈ విపరీతమైన ధరలవల్ల మద్యం ప్రియులు కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు. పండుగ ముందు రోజు తాజాగా 8పీఎం, మ్యాజిక్ మూమెంట్‌పై ప్రభుత్వం ధర పెంచింది. అంతకు ముందు కొన్ని బ్రాండ్లపై బాదేసింది. డిమాండ్ ఉన్న బ్రాండ్లకు ధరలు పెంచుతూ జనాలను మోసం చేస్తున్నారు. దీంతో గతంలో రూ.120కి దొరికే క్వార్టర్ ఇప్పుడు రూ.230 అయిపోయింది. బార్‌లో రూ.60-రూ.80 చెల్లించుకోవాల్సిందే. బీరు దారి మరీ దారుణం. గతంలో రూ.100కి దొరికే బీరుకు ఇప్పుడు రూ.330 వదుల్చుకోవాల్సి వస్తోంది. దీంతో మద్యం పై ప్రభుత్వ సంపాదన అమాంతం హద్దులు దాటి పరుగులు పెడుతోంది.

పండుగ తాగుడే..

తూర్పుగోదావరి 78, కోనసీమ 49, అల్లూరి సీతారామరాజు జిల్లా 18 కలుపుకొని 145 ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా ఉమ్మడి జిల్లాకు ఆదాయం సమకూరుతోంది. వీటికి 26 బార్లు అదనం. ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా 13న లి క్కర్ 4283, బీర్లు 1099 కేసు లు.. 14న 6339, 2650.. 15న 6186, 2676.. 16న 5828, 1783 కేసులు విక్రయించారు. వీటికి బార్‌లలో అమ్మకాలను కూడా కలిపితే దాదాపు 25వేల కేసుల(క్వార్టర్, హాఫ్, ఫుల్) లిక్కర్, 1 లక్షా 20వేల బీర్లను జనాలకు ప్రభుత్వం పట్టించేసింది. సాధారణంగా రోజుకు రూ.2 నుంచి రూ.3కోట్ల మద్యం విక్ర యాలు జరుగుతాయి. కానీ ఈ నాలుగు రోజుల్లో ప్రభుత్వ మద్యం దుకాణా ల్లో చూస్తే 13న రూ.3.87 కోట్లు, 14న రూ.6.21కోట్లు, 15న రూ.6.16 కోట్లు, 16న రూ.5.71కోట్ల అమ్మకాలు జరిగాయి. వీటికి బార్లలో విక్రయాలు కలుపుకొంటే మద్యం రూపేణా సుమారు రూ.25కోట్ల సొమ్మును సం క్రాంతి సందర్భంగా మందుబాబులు ప్రభుత్వానికి ముట్టజెప్పారు. ఇక సారా అమ్మకాలనూ పరిగణనలోకి తీసుకుంటే మరో రూ.2కోట్లు మద్యంప్రి యులు గుటుక్కుమనిపించారని తెలుస్తోంది.

నర్సరీని సందర్శించిన హైకోర్టు సీజే



హైకోర్టు సీజే ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు మొక్కను అందజేస్తున్న మల్లు పోలరాజు

కడియం, జనవరి 17: కడియపులంక మల్లు పోలరాజుకు చెందిన శివాంజనేయ నర్సరీని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయనకు పోలరాజు మొక్కను అందజేశారు. సీజె నర్సరీలో వివిధ రకాల మొక్కలను తిలకించారు. బోన్సాయ్ మొక్కల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంత చక్కని పచ్చని ప్రపంచాన్ని తిలకించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

అయోధ్య రాములోరికి కల్యాణ కొబ్బరి బొండాలు



రాములోరి ఆలయ ప్రతిష్ఠకు మండపేట నుంచి తీసుకెళ్లిన బొండాలు

మండపేట, జనవరి 17: బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట పట్టణానికి చెందిన కేవీ రామారెడ్డి దంపతులు తయారు చేసిన అయోధ్య రాములోరి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి తీసుకెళ్లారు. మండపేటకు చెందిన రామారెడ్డి దంపతులు తెలంగాణా రాష్ట్రంలోని భద్రాచలం రాములవారి కల్యాణానికి ప్రతియేటా కల్యాణ కొబ్బరి బొండాలను తయారు చేసి స్వామివారికి అందజేస్తారు. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఈనెల 22న అయోధ్యలో జరిగే శ్రీరాములవారి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి రామారెడ్డి దంపతులు మూడు కల్యాణ బొండాలను తయారు చేసి అయోధ్యలో ఉన్న శ్రీరామ మందిర ట్రస్టు నిర్వాహకులకు బుధవారం అందించామని రామారెడ్డి తెలిపారు.

లింక్ మోసం

- రూ.10 లక్షలు పోగొట్టుకున్న ఇంజనీరింగ్ విద్యార్థి

రాజమహేంద్రవరం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): లింక్ మోసం వలలో ఓ ఇంజనీరింగ్ విద్యార్థి పడ్డాడు. తూర్పుగోదావరిజిల్లా రాజమహేంద్రవరం రూరల్‌లో బొమ్మూరు మురళీకొండకు చెందిన బి.నాగ ఆదిత్య కిరణ్ బీటెక్ చదివి ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. గత ఏడాది డిసెంబరు 23న అతడి సెల్‌ఫోన్‌కి ఓ ఇన్‌స్టాగ్రామ్ మెస్సేజ్ వచ్చింది. రూ.2500 చెల్లించి ఆ లింక్‌లో ఉన్న టాస్క్ పూర్తిచేస్తే రెట్టింపు డబ్బు తిరిగి ఇచ్చేస్తామని సారాంశం. ఆ లింక్ క్లిక్ చేసి టాస్క్ సులభంగా ఉండ డంతో పూర్తిచేయగా కిరణ్ ఖాతాలో డబ్బు జమ అయ్యింది. దీంతో మరికొంత సొమ్మును అలానే చేశాడు. ఈ క్రమంలో దఫదఫాలుగా రూ.10.30లక్షలు చెల్లించాడు. కానీ, రెట్టింపు నగదు రాలేదు. అయితే, మరో రూ.10లక్షలు జమచేస్తే రెట్టింపు నగదు మొత్తం వస్తుందని మెస్సేజ్ వచ్చింది. తాను ముందు చెల్లించిన నగదుకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో కిరణ్ బొమ్మూరు పోలీసులను ఆశ్రయించాడు.

దుర్గేష్‌కు టీడీపీ నేతల పరామర్శ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 17: జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్‌ను పలువురు టీడీపీ నాయకులు పరామర్శించారు. ఇటీవల దుర్గేష్ భార్య ఉషారాణి మరణించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో బుధవారం రాజమహేంద్రవరంలోని దుర్గేష్ నివాసానికి వెళ్లి ఉషారాణి చిత్రపటానికి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పా రావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, కోనేరు వివేక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా బుధవారం సాయంత్రం ఎంపీ రఘురామకృష్ణంరాజు.. కందుల దుర్గేష్ నివాసానికి వచ్చి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అక్కడి నుంచి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ పయనమయ్యారు.



మాజీ ఎమ్మెల్సీ దుర్గేష్‌ను పరామర్శిస్తున్న ఎంపీ రఘురామకృష్ణంరాజు, టీడీపీ నాయకులు యనమల రామకృష్ణుడు, గన్ని కృష్ణ, ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్

నాడు కళకళ.. నేడు వెలవెల!!

- సచివాలయాల ఏర్పాటుతో మీ సేవ కేంద్రాల్లో నిలిచిన సేవలు

● రౌతులపూడి మండలం పైడిపాలకు చెందిన రైతు మ్యుటేషన్ కోసం గ్రామ సచివాలయానికి వెళ్లాడు. ఫోన్ నెంబరు అనుసంధానం కాలేదని పంపేశారు. వేలిముద్ర లేదా ఓటీపీ ద్వారానైనా చేయడానికి వెసులుబాటు ఉన్నా ఆధార్ లింకు చేసుకోవాలని తెలిపారు.

● శంఖవరం మండలం మండపం గ్రామానికి చెందిన వృద్ధురాలి మరణ ధ్రువపత్రం కోసం కుటుంబసభ్యులు దరఖాస్తు చేశారు. వీటి మంజూరు ఆలస్యం కావడంతో మళ్లీ మీసేవ కేంద్రాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. దీంతో రెండుచోట్లా డబ్బులు చెల్లించాల్సి వచ్చింది.

శంఖవరం, జనవరి 17: పౌరసేవలన్నింటినీ సులభతరం చేయాలని, అవినీతి, అక్రమాలను అరికట్టి పనులు వేగవంతం చేయడానికి గత ప్రభుత్వాలు మీసేవా కేంద్రాలను ప్రారంభించాయి. అప్పటినుంచి ఆయా పరిధిలోని ప్రజలు నిర్ధిత రుసుం చెల్లించి తమకు కావాల్సిన సేవలను పొందేవారు. గ్రామ సచివాయాల సేవలు మొదలైనప్పటినుంచి అన్ని సేవలను వీటికి బదిలీ చేయడంతో మీసేవా కేంద్రాల్లో సేవలు నిలిచిపోయి నిర్వాహకులు పూర్తిగా ఉపాధి కోల్పోయారు. అప్పులు చేసి లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేసిన పరికరాలు వృథాగా ఉండిపోయాయని వారు వాపోతున్నారు. కొన్ని సేవలకు లబ్ధిదారులు మీసేవా కేంద్రాలను ఆశ్రయిస్తున్నా అధికారులు మీసేవా ద్వారా వచ్చిన పనులు చేయకపోవడంతో ఈ కేంద్రాలు నిర్వీర్యమయ్యే స్థితిలో ఉన్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1974 మీసేవా కేంద్రాలుండేవి. వీటిలో అత్యంత ప్రధానమైన మ్యూటేషన్లు, ఆధార్, రేషన్‌కార్డుల్లో చేర్పులు, సరవణలు, కొత్తవాటికి దరఖాస్తు చేసుకోవడం, అడంగల్ దిద్దుబాట్లు, ఓటరు నమోదు గుర్తింపుకార్డులు జారీ వంటి 300 రకాల సేవలు అందేవి. వీటిల్లో ప్రధాన సేవలను సచివాలయాలకు అందజేయడంతో సగానికి పైగా మూతపడ్డాయి. మరికొంతమంది వీటిని మూసివెయ్యలేక, మరొక పని చెయ్యలేక ఇబ్బందులు పడుతున్నారు. నెలకు నిర్ధేశిత సంఖ్యలో సేవలు చెయ్యని మీసేవా కేంద్రాలను రద్దు చేస్తున్నారు.

30 కేంద్రాలు మూసివేత

కాకినాడ జిల్లాలో 45 మీసేవా కేంద్రాల్లో ఆధార్ సేవలు అందించేవారు. ప్రస్తుతం 15 కేంద్రాల్లో మాత్రమే ఈ సేవలు కొనసాగిస్తున్నారు. దీంతో మిగతా 30 కేంద్రాలను నిబంధనల పేరుతో మూసివేశారు. సచివాలయాలు వచ్చిన తర్వాత మండలానికి కొన్ని సచివాలయాలు ఎంపిక చేసి అక్కడే ఆధార్ సేవలు పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఆటంకం లేకుండా..

మీసేవా కేంద్రాల ద్వారా సేవలు పొందేటప్పుడు వినియోగదారులకు ఆటంకం లేకుండా ప్రజలకు వీలైనప్పుడు ఏ సమయంలో వెళ్లినా సేవలు పొందే అవకాశం ఉండేది. విద్యుత్ సరఫరా లేకపోయినా, ఇంటర్‌నెట్ సరఫరాలో ఏలోపం ఉన్నా మీసేవా నిర్వాహకులే ప్రత్యామ్నాయ మార్గాల్లో సేవలు అందించేవారు. కేంద్రాల్లో అందించే సేవలను బట్టి వారికి కమీషన్ వచ్చేది. దీంతో నిరంతరాయంగా పనులు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేవారు. ప్రస్తుత సచివాలయాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. సమస్య పరిష్కారానికి లబ్ధిదారులు రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. చాలావరకూ సచివాలయ భవనాలు అందుబాటులో లేకపోవడంతో సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని పలువురు చెప్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం : మీ సేవ నిర్వాహకుడు

మీ సేవా కేంద్రం మీద ఆశలు పెట్టుకుని కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి పరికరాలను కొనుగోలు చేశాం. ఇప్పుడు నెలకి రూ.వెయ్యి కమీషను రావడం గగనంగా ఉంది. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడుతున్నాయి. కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉంది. దీనిద్వారా వచ్చే ఆదాయంతో బతకలేం. వేరే పని చెయ్యలేం. ప్రభుత్వం మీసేవా కేంద్రాలకు పునర్ వైభవం తీసుకురావాలి.

జీఎన్ఎం ప్రాక్టికల్స్ ప్రారంభం

జీజీహెచ్(కాకినాడ), జనవరి 17: జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ(జీఎన్ఎం) విద్యార్థులకు కాకినాడ జీజీహెచ్ ప్రాంగణంలోని ప్రభుత్వ నర్సింగ్ స్కూల్లో ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ బుధవారం ప్రారంభమయ్యాయి. కాకినాడ జిల్లావ్యాప్తంగా ఉన్న 31 నర్సింగ్ స్కూళ్లకు సంబంధించిన 3,500 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఫిబ్రవరి 1వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్‌గా సీఎస్ఆర్ ఎంవో డాక్టర్ పుష్కర్‌రావ్‌ను నియమించగా, చీఫ్ ఇన్విజలేటర్‌గా ప్రభుత్వ నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆషాదేవిని నియమించారు. ఐదుగురు ప్రభుత్వ, 11 మంది ప్రైవేట్ నర్సింగ్ స్కూళ్ల సిబ్బంది ఇన్విజలేటర్లుగా వ్యవహరిస్తున్నారు.

20 నుంచి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు

కాకినాడ అర్బన్, జనవరి 17: ఈనెల 20, 21వ తేదీల్లో రాష్ట్రస్థాయి సీనియర్ రెజ్లింగ్ పోటీలు పిఠాపురం రాజీవ్‌గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్టు ఒలింపిక్ సంఘ కార్యదర్శి డాక్టర్ జి.ఎలీషాబాబు తెలిపారు. రాష్ట్రస్థాయిలో 150మంది క్రీడాకారులు హాజరవుతారని, జిల్లాస్థాయి ఎంపికలు పిఠాపురంలో గురువారం నిర్వహిస్తారని అన్నారు. 20ఏళ్లపైన వయస్సుగల అర్హులు పోటీల్లో పాల్గొనవచ్చని, వివరాలకు 9490645859 నెంబరులో సంప్రదించాలని కోరారు.

ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా

షర్మిళారెడ్డి బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న షర్మిళారెడ్డి

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 17: ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా షర్మిళారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత రాజమహేంద్రవరం హైటెక్ బస్టాండ్ సెంటర్‌లోని మేడపాటి సీతారామిరెడ్డి విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అక్కడి నుంచి భారీగా వాహనాలతో విజయవాడ తరలివెళ్లి ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె రుడా చైర్‌పర్సన్‌గా పనిచేశారు. రాష్ట్ర మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, జోగి రమేష్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పేరి కామేశ్వరరావు, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ చందన నాగేశ్వర్, పెద్దాపురం నేత దవులూరి దొరబాబు తదితరులు అభినందనలు తెలిపారు. ఆమె వెంట భర్త అనిల్ రెడ్డి ఉన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు మృతి

కాకినాడ జిల్లాలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. పిఠాపురం రూరల్ మండలం చిత్రాడ మంచినీటి చెరువువద్ద సెల్ఫీతీసుకుంటూ ప్రమాదవశాత్తూ చెరువులోపడి యువకుడు మృతి చెందాడు. అలాగే పిఠాపురం రైల్వేస్టేషన్ సమీపంలో రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మరణించాడు. కోటనందూరు మండలం కాకరపల్లి శివారు నల్లచెరువు మలుపువద్ద ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందాడు. ప్రత్తిపాడు ఫారెస్ట్ చెక్‌పోస్టు సెంటర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రి దుర్మరణం చెందాడు. అలాగే సామర్లకోట మున్సిపాల్టీలో అవుట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడు పెద్దాపురం రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కరప మండలం వేములవాడకు చెందిన ఓ వ్యక్తి పాముకాటుకుగురై జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

చెరువులో పడి వలంటీర్ మృతి

- సెల్ఫీ తీసుకుంటూ జారిపడ్డ యువకులు



మృతుడు వలంటీరు సందీప్

పిఠాపురం రూరల్, జనవరి 17: సెల్ఫీ తీసుకునే సమయంలో చెరువుగట్టుపై నుంచి పడి ఇద్దరు యువకులు గల్లంతు కాగా ఒకరు మరణించగా మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. సామర్లకోట మండలం చంద్రంపాలెం గ్రామానికి చెందిన నలుగురు యువకులు పిఠాపురం మండలం చిత్రాడలో క్రికెట్ ఆడేందుకు మంగళవారం వ చ్చారు. సాయంత్రం సమయంలో గ్రామ శివారులోని సమ్మర్ స్టోరేజీ వాటర్ ట్యాంకు(మంచినీటి చెరువు) గట్టుపై సరదాగా నడుస్తూ సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఈ సమయంలో ఇద్దరు యువకులు గట్టుపై నుంచి ప్రమా దవశాత్తూ చెరువులోకి జారిపడ్డారు. ఇందులో చంద్రపాలెం సచివాలయంలో వలంటీర్‌గా పనిచేస్తున్న గుడాల సందీప్ గల్లంతు కాగా మరొక యువకుడు సురక్షితంగా బయటపడ్డాడు. వెంటనే యువకులంతా కలిసి సందీప్ కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు స మాచారం అందించారు. అప్పటికే రాత్రి కావడంతో మృతదేహాన్ని వెలికితీయడం సాధ్యం కాలేదు. బుధవారం మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సందీప్‌కు తల్లిదండ్రులు, సోదరి ఉన్నారు. ఆడుకోవడానికి వెళ్లి సందీప్ మృత్యువాత పడటంతో అతని కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పిఠాపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



పిఠాపురం రైల్వేస్టేషన్‌కు సమీపంలో మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

పిఠాపురం: పిఠాపురం రైల్వేస్టేషన్ సమీపంలో రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మరణించాడు. విజయవాడ నుంచి విశాఖ వెళ్లే మార్గంలో మొదటి రైల్వే ప్లాట్‌ఫారానికి 100 అడుగుల దూరంలో ఇతని మృతదేహాన్ని రైల్వేపోలీసులు గుర్తించారు. రైలు నుంచి జారిపడటం లేదా ఢీకొని మరణించి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఇతని వయస్సు 35-40 వయస్సు ఉంటుందని, లేత నీలం రంగు ఫుల్‌హేండ్స్ షర్ట్, నీలం రంగు ఫ్యాంట్ ధరించి ఉన్నట్లు రైల్వేపోలీసులు తెలిపారు. కుడి చేతిపై కన్నమ్మ పేరుతో పచ్చబొట్టు ఉందని చెప్పారు. ఇతని ఎత్తు సుమారు 5.6 అడుగులు ఉంటుందని, చామనచాయ రంగులో ఉన్నట్లు తెలిపారు. ఇతని వివరాలు తెలిసిన వారు సామర్లకోట రైల్వేపోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ బి.లోవరాజు కోరారు. ఇతని మృతదేహాన్ని పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆటో బోల్తా.. వ్యక్తి మృతి

కోటనందూరు: కాకినాడజిల్లా కోటనందూరు మండలం కాకరపల్లి శివారు నల్లచెరువు మలుపు వద్ద ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకరపల్లి నుంచి అల్లిపూడి వైపు వెళ్తున్న సమయంలో మంగళవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. నాతవరం మండలం గుమ్మిడికొండ గ్రామానికి చెందిన కోడూరి ఆచారి(39) తలకు బలమైన గాయం కావడంతో తుని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ మృతి చెందాడు. ఎంబీ పట్నంకు చెందిన నాకిరెడ్డి సత్యవతి, నాకిరెడ్డి చిట్టెమ్మలకు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శంకరరావు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని తాపీమేస్త్రి మృతి



ప్రత్తిపాడు, జనవరి17: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఫారెస్ట్ చెక్‌పోస్టుసెంటర్ జాతీయ రహదారిపై తాపీ మేస్త్రి మృతి చెందాడు. మండలంలో శరభవరానికి చెందిన ఉలిసి శ్రీను(40)మోటర్‌బైక్‌పై ప్రత్తిపాడు నుంచి శరభవరం వెళుతుండగా ఫారెస్ట్ చెక్ పోస్టు వద్ద రహదారిని క్రాస్ చేస్తుండగా రాజమండ్రి నుంచి ఇచ్ఛాపురం వెళుతున్న హైవేలో ఢీ కొంది. ఈ ప్రమాదంతో తాపీ మేస్త్రీ ని ఢీ కొంది. ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. తాపీ పనులు ముగించుకుని వస్తున్నశ్రీను రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటం పట్ల అతని కుటుంబం సంఘటానా స్థలానికి వచ్చి కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేశారు.

వాహనం ఢీకొని పారిశుధ్య కార్మికుడి మృతి



సామర్లకోట: కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపాల్టీలో అవుట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న మిర్యాల రాజు(35) అనే కార్మికుడిని పెద్దాపురం రోడ్డులో మోర్ మార్కెట్ ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి చేరగా ఆసుపత్రికి తరలించగా మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసు కుంది. రోజూలాగే మున్సిపల్ విధులకు మస్తర్ పనికి వెళుతు ండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. సహచర పారిశుధ్య కార్మికులు అతడిని సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నప్పటికీ రాజు మృతి చెందాడు. సామర్లకోట మండలం భీమవరపుపేటకు చెందిన రాజుకు భార్య, కుమార్తు, కుమార్తె ఉన్నారు. రాజు మృతితో కుటుంబజీవనాధారం కోల్పోయిన రాజు కుటుంబసభ్యుల రోధనలతో భీమవరపుపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. సామర్లకోట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నా రు.

పాము కాటుతో వ్యవసాయ కూలీ మృతి



వాసంశెట్టి సూరిబాబు మృతదేహం

కాకినాడ క్రైం, జనవరి 17: పాము కాటుకు గురైన ఓ వ్యవసాయ కూలీ కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి కొద్దిసేపటికే మృతి చెందాడు. కరప మండలం వేములవాడకు చెందిన వాసంశెట్టి సూరిబాబు(37) వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం తెల్లవారుజామున తన ఇంటి సమీపంలోని దూళ్లమకాం వద్దకు వెళ్లాడు. అక్కడ చీకటిలో సూరిబాబును గుర్తు తెలియని విష సర్పం కాటేసింది. ఆ బాధతో మూలుగుతూ ఇంటికి వచ్చి విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపాడు. దీంతో కుటుంబీకులు అతడిని వెంటనే చికిత్స నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ వైద్యం పొందుతున్న కొద్దిసేపటికే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సూరిబాబు మృతి చెందాడు. మృతుడికి భార్య కృష్ణవేణి, కుమార్తెలు తొమ్మిదేళ్ల రేణుక, ఏడేళ్ల సౌమ్య ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన భర్త అకాలంగా మృత్యువాత పడడంతో భార్య కృష్ణవేణి, ఇద్దరు కుమార్తెలు కన్నీరుమున్నీరుగా విలపించారు.

భార్యను వేధించిన కేసులో

భర్తకు ఏడాది జైలు

కాకినాడ క్రైం, జనవరి 17: భార్యను వేధించిన కేసులో భర్తకు ఏడాది జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ కాకినాడ రెండో అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.ప్రసన్నలక్ష్మి తీర్పునిచ్చారు. కాకినాడకు చెందిన సురభి శ్రీరామం కుమార్తె సురభి విజయలక్ష్మిని హైదరాబాద్‌కు చెందిన పోతుకుచ్చి హనుమ శ్రీనివాస్‌కు ఇచ్చి 2011లో కాకినాడలో వివాహం చేశారు. హైదరాబాద్‌లో భర్తతో కాపురం చేస్తున్న సమయంలో అదనపు కట్నం కోసం విజయలక్ష్మిని భర్త మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. అదనపు కట్నం తెస్తేనే తిరిగి కాపురానికి తీసు కెళ్తానని చెప్పి పుట్టింట్లో వదిలేశాడు. దీంతో 2012లో విజయలక్ష్మి కాకినాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ (ప్రస్తుతం రామచంద్రపురం సీఐ) వి.దుర్గారావు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సాక్ష్యాలను పరిశీలించిన తర్వాత భార్యను వేధింపులకు గురిచేస్తున్న భర్త హనుమ శ్రీనివాస్‌కు ఏడాది జైలు శిక్షతోపాటు రూ.5వేలు జరిమానా విధిస్తూ బుధవారం కాకినాడ రెండో అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.ప్రసన్నలక్ష్మి తీర్పు నిచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున సీనియర్ ఏపీపీ గోసాల కమలాకుమారి వాదనలు వినిపించారు.

ట్రావెల్ బస్సు దగ్ధం



దగ్ధమైన బస్సు

ప్రత్తిపాడు, జనవరి 17: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం జోడిగంటల వంతెన సమీపంలో ట్రావెల్ బస్సు దగ్ధమైంది. రాజమండ్రి నుంచి విశాఖపట్నం వెళు తున్న ట్రావెల్ బస్సుకు మంటలు వ్యాపించి దగ్ధమైంది. ప్రమాదంలో ఎవరూ గాయపడకపోవడంతో సురక్షితంగా వెళ్లిపోయారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా దగ్ధమై ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు.

ఓటర్ల జాబితాపై ఆర్డీవో సమీక్ష

రామచంద్రపురం, జనవరి 17: ఆర్డీవో ఎస్.సుధాసాగర్ బుధవారం రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల జాబితాపై సమీక్ష నిర్వహించారు. ఓటర్ల నమోదు, మార్పు, చేర్పులపై ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులపై నాయకులకు ఆయన వివరించారు. కొత్త ఓటర్ల నమోదుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఏఈఆర్వో, కాజులూరు మండల ఓటరు నమోదు సహాయ అధికారి, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

కన్నులపండువగా ప్రభల తీర్థం


అంబాజీపేటలో స్వామి వార్ల ప్రభలను భక్తులు

అంబాజీపేట, జనవరి 17: సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా అంబాజీపేట సెంటర్‌లో నిర్వహించిన ప్రభల తీర్థం బుధవారం కన్నులపండుగగా జరిగింది. మాచవరం కందుల మల్లేశ్వరస్వామి, యువగణపతి స్వామి, పార్వతీ రాజేశ్వరస్వామి వార్ల ప్రభలనుకోయిడ్యాన్సులు, శక్తివేషాలు, కోలాటం, మేళాతాళాలు, బాణసంచా, యువకుల కేరింతల నడుమ అంబాజీపేట సెంటర్‌లో కొలువుదీర్చారు. ప్రభలను భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సినీఆర్కెస్ట్రా, చిన్నారుల నృత్యాలు, డూప్ డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. ఎస్‌ఐ ఏ.చైతన్యకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గౌడయువసేన సభ్యులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మవారి తీర్థం

అల్లవరం, జనవరి 17: గోడి గ్రామదేవత మహాలక్ష్మీ అమ్మవారి తీర్థం బుధవారంజరిగింది. అమ్మవారిని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ఘనంగా ముత్యాలమ్మ తీర్థ మహోత్సవం

అంతర్వేది, జనవరి 17: అంతర్వేదిలో వేంచేసియున్న శ్రీకనకముత్యాలమ్మ, కనకదుర్గమ్మ తీర్థమహోత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. గ్రామ ఆడపడుచులంతా అమ్మవార్కి నైవేద్యాలు సమర్పించారు. అమ్మవార్కి గరగలు సమర్పించారు. మధ్యాహ్నం సిరిబొమ్మ గ్రామోత్సవం అనంతరం తీర్థమహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. సాయంత్రం కోలాటం, భజనతో పాటు జబర్దస్త్ టీమ్‌తో ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా అలరించింది.

ఘనంగా ముత్యాలమ్మవారి జాతర

కె.గంగవరం, జనవరి 17: యండగండి గ్రామ దేవత ముత్యాలమ్మ జాతర బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. బాణసంచా కాల్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు, గరగనృత్యాలు, శక్తివేషధారణలు ఆకట్టుకున్నాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నా రు.

ఘనంగా ప్రభల తీర్థం

కపిలేశ్వరపురం, జనవరి 17: మాచర పంచాయతీ శివారు శ్రీరామపురం చెరువుగట్టు వద్ద, పడమరఖండ్రికలోని పోసమ్మ అమ్మవారి ఆలయం వద్ద, కోరుమిల్లిలో ఏటిగట్టు వద్ద బుధవారం ప్రభల తీర్థం ఘనంగా జరిగింది. ముక్కనుమ పురస్కరించుకుని కపిలేశ్వరపురం, మాచర, టేకి, శ్రీరామపురం, అంగర తదితర గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన ప్రభలను ఒక చోటకు చేర్చి తీర్థం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు స్వామివార్కి నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం గ్రామాల్లో ప్రభలను ఊరేగిస్తూ భక్తుల నుంచి నైవేద్యాలు స్వీకరించారు.

పెదపళ్లలో ప్రభల తీర్థం

ఆలమూరు, జనవరి 17: పెదపళ్లలో గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారి జాతర, తీర్థం రోజునే ప్రభల తీర్థం నిర్వహించారు. ప్రత్యేకంగా తయారుచేసిన ప్రభలను పోలేరమ్మ ఆలయం వద్ద ఉంచగా భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పోలేరమ్మ తీర్థం సందర్భంగా పలువురు నాయకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రాయవరం:ఆత్మీయ సమ్మేళనంలో పసలపూడి పూర్వ విద్యార్థులు

రాయవరం, జనవరి 17: పసలపూడి చింతా సూరారెడ్డి ప్రాథమిక పాఠశాలలో 1993-98 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థి సూర్యనారాయణరెడ్డి కుమారుడు మనోహరరెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని ఉపాధ్యాయులకు వెండి పళ్లాలను బహూకరించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికకు ఆర్థిక సహకారం అందించిన పోతంశెట్టి సూర్యనారాయణరెడ్డిని పూర్వ విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో నల్లమిల్లి అమ్మిరెడ్డి, కె.సాయి రామ్మోహనరెడ్డి, టి.నాగబాబు, కె.దుర్గా ప్రసాద్, టి.నాగబాబు, ఎస్.వెంకటరెడ్డి, కె.రాజు, ఎంఎస్ కామేష్, పి.మాధవి, భవాని పాల్గొన్నారు.

రావులపాలెం: ఊబలంక జడ్పీ పాఠశాల 2003 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు బుధవారం కలుసుకున్నారు. తరగతి గదుల్లో చేసిన అల్లర్లు, ఆటపాటలను గుర్తు చేసుకున్నారు. తమక చదువు చెప్పిన గురువులను సత్కరించారు.

కొత్తపేట: కొత్తపేట జడ్పీఉన్నత పాఠశాలలో 2002-2007 మధ్య పదో తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం పాఠశాల ప్రాంగణంలో కలుసుకున్నారు. వివిధ చోట్ల స్థిరపడినవారంతా వచ్చి సందడి చేశారు. గురువులను నూతన వస్త్రాలు, దుశ్శాలువా, సత్కరించారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపి విందు భోజనాలు చేశారు.

మామిడికుదురు: ఈదరాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1989-90లో పదో తరగతి చదివిన విద్యార్థులు బుధవారం పాఠశాలలో కలుసుకున్నారు. పాత మధురాలను జ్ఞాపకం చేసుకున్నారు. ఆ నాటి గురువులను ఘనంగా సన్మానించారు. అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఒక్కరిక్కొరి విషయాలను తెలుసుకుని రోజంతా ఉల్లాసంగా గడిపారు.

కాట్రేనికోన: కందికుప్ప హైస్కూల్ 1986-87 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు బుధవారం పాఠశాలలో కలుసుకుని పండుగ చేసుకున్నారు. విద్యార్థి దశ జ్ఞాపకాలను పంచుకున్నారు. గురువులను సన్మానించుకున్నారు. మరణించిన తమ సహచరులకు నివాళి అర్పించారు. కె.శంకరరావు, హెచ్ఎం కె.భారతి, సురేష్‌కుమార్, జి.వెంకటేశ్వరరావు, ఎస్వీ రమణ, కేఎస్ రావు, కేవీ రమణ, జి.శ్రీను, గంపల సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

ఆత్రేయపురం, జనవరి 17: ర్యాలిలో మంగం లక్ష్మణరావు, గూడపాటి సాయిబాబుల ఆధ్వర్యంలో దళిత సామాజికవర్గానికి చెందిన 70మంది వైసీపీని వీడి టీడీపీలో చేరారు. నార్కెడిమిల్లిలో బీసీ, ఎస్సీలు 30మంది టీడీపీలో చేరారు. వారందరికీ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అమలాపురం పార్లమెంటరీ ఇన్‌చార్జి గంటి హరీష్‌మాధుర్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, క్లస్టర్ ఇన్‌చార్జిలు కరుటూరి నరసింహరావు, కాయల జగన్నాథం, నాయకులు మెర్ల నాగేశ్వరరావు, పాలంగి రవిచంద్ర, పెండెం వెంకన్న, మద్దింశెట్టి సత్యనారాయణ, తూము గణేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన ర్యాలిలో దళిత వర్గానికి చెందిన వారితో మాజీ ఎమ్మెల్యే బండారు, హరీష్‌మాధుర్

- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు
- సభ విజయవంతానికి సమావేశాలు
- కార్యకర్తలు, ప్రజలు సమీకరణపై సమీక్ష

రా కదలిరా సభను విజయవంతం చేయాలి



మలికిపురం: మాట్లాడుతున్న గొల్లపల్లి సూర్యారావు రావులపాలెం: మాట్లాడుతున్న బండారు సత్యానందరావు

మల్కిపురం, జనవరి 17: మండపేటలో ఈనెల20న జరిగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొనే రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పిలుపునిచ్చారు. మల్కిపురంలో కొల్లాబత్తుల కుమార్ ఇంటి వద్ద జరిగిన రాజోలు నియోజకవర్గ టీడీపీ, జనసేన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గమంతా తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు మండపేట వెళ్లడానికి ఉత్సాహంగా ఉన్నారన్నారు. వైసీపీ అసమర్థ పాలనలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలు పూర్తిగా గ్రహించి చంద్రబాబుని మరలా ముఖ్యమంత్రిని చేయాలని బలమైన సంకల్పంతో ఉన్నారన్నారు. పరిశీలకులు కొత్తూరి రామరాజు, చిటికెన రామ్మోహనరావులు మాట్లాడుతూ మండపేట సభను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. జనసేన, టీడీపీ రాజోలు నియోజకవర్గ సమన్వయ కర్త గుండుబోగుల పెద్దకాపు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్, చంద్రబాబుల ఆశయ సాధనకు మనమంతా కలిసిగట్టుగా పని చేసి జగన్‌ను ఇంటికి పంపుదామన్నారు. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ రుద్రరాజు పద్మరాజు, ఎంపీపీ కేతా శ్రీనివాస్, రుద్రరాజు వెంకటరామరాజు, కొల్లాబత్తుల కుమార్, అడబాల సాయిబాబు, అడబాల యుగంధర్, గుబ్బల శ్రీనివాస్, ముప్పర్తి నాని, మొల్లేటి శ్రీనివాస్, రాపాక నవరత్నం, చాగంటిస్వామి, బందెల పద్మ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కె.గంగవరం: మండపేటలో ఈనెల20న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే రా కదలిరా సభను విజయవంతం చేయాలని పార్టీ సీనియర్ నాయకుడు నూలుకుర్తి వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం ఆయన పామర్రులో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. మండపేటసభకు మండలంలోని 26గ్రామాల నుంచి ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రు వివిఎస్ఎస్ చౌదరి, మరివాడ సూరిబాబు, దేవరపల్లి వెంకటేశ్వ రరావు, సలాది రమేష్, వెంటూరు వీర్రాఘవులు చౌదరి, పెంకే నాగేశ్వరరావు, మార్ని శ్రీధర్, చిట్టూరి సుబ్బారావు, పెన్నాడ త్రిమూర్తులు, నంగి బాబి పాల్గొన్నారు.

ముమ్మిడివరం: మండపేటలో ఈనెల20న జరిగే రా కదలిరా సభకు ముమ్మిడివరం పట్టణం, మండలం నుంచి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లాలని మాజీ ఎంఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు పిలుపునిచ్చారు. ముమ్మిడివరంలో బుధవారం అర్ధాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాట్ల బుచ్చిబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పితాని బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. చెల్లి అశోక్, తాడి నరసింహారావు, గుద్దటి జమ్మి, దొమ్మేటి రమణకుమార్, దూడల స్వామి, పొత్తూరి విజయభాస్కరవర్మ, చిక్కాల అంజి, గొల్లపల్లి గోపి, నిమ్మితి చిరంజీవి, నడిమింటి సూర్యప్రభాకరం, వాసంశెట్టి అమ్మాజీ, బొక్కా రుక్మిణి, మెండి కమల పాల్గొన్నారు.

కాట్రేనికోన: మండపేటలో జరిగే చంద్రబాబు సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు పిలుపు ఇచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు అధ్యక్షతన బుధవారం కాట్రేనికోనలో జరిగిన టీడీపీ, జనసేన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసమీకరణకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. సమావేశంలో జనసేన పరిశీలకుడు తుమ్మల రమేష్, మోకా బాలప్రసాద్, రేవు రమేష్, జొన్నాడ రాజారావు, బాలాజీ, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, రంబాల రమేష్, చెల్లి సురేష్, జనిపెల్ల సోమన్న, రంబాల చౌదరిబాబు, అంగాని నరసింహమూర్తి, భీమాల సూర్యానాయుడు ఓగూరి నూతన్‌బాబు పాల్గొన్నారు.

అల్లవరం: మండపేటలో ఈనెల20న జరిగే 'తెలుగుదేశం పిలుస్తోంది... రా కదలిరా' సభను విజయవంతం చేయాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో వేగిరాజు వెంకట్రాజు, యాళ్ల బ్రహ్మానందం, ఆకుల లక్ష్మణరావు, నడింపల్లి సుబ్బరాజు, కోపనాతి తాతాజీ, కాకిలేటి సూర్యప్రకాశం, కొల్లు విష్ణుమూర్తి, వేగిరాజు సుబ్బరాజు, నార్గన శ్రీను, తోట నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: మండపేటలో ఈనెల20న జరిగే చంద్రబాబు సభకు టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రావులపాలెంలోని క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించడంఖాయమన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు వాసిరెడ్డి రాంబాబు, నాలుగు మండలాల నాయకులుపాల్గొన్నారు.

ద్రాక్షారామ: మండపేటలో ఈనెల 20న నిర్వహించనున్న చంద్రబాబు రా. కదలిరా సభను విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు డా.చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం ద్రాక్షారామలో టీడీపీ మండల అధ్యక్షుడు పితాని వీరభద్రరావు అధ్యక్షతన రా కదలి రా సభకు జనసమీకరణపై టీడీపీ నాయకులు సమీక్ష జరిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి పెంకె సాంబశివరావు, టీడీపీ నాయకులు కొండబాబు, వనుం గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: ఈనెల20న మండపేటలో చంద్రబాబు సభకు జనసమీకరణపై టీడీపీ అమలాపురం అసెంబ్లీ ఇన్‌చార్జి అయితాబత్తుల ఆనందరావు సారథ్యంలో మండల శాఖ అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన బుధవారం గొల్లవిల్లిలో సమావేశం నిర్వహించారు. లంకే భీమరాజు, నల్లా బాబండి, గొలకోటి చిన్నా, అడబాల సత్యనారాయణ, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, ఆకుల వెంకటరమణ, చీకట్ల ఏసు, మల్లాడి వెంకటరమణ, చిక్కంకాసు, మధుర ప్రతాప్, చప్పిడి వెంకటనాగేశ్వరరావు, నాగారపు అర్జునరావు, నిమ్మకాయల సూర్యప్రకాష్, కాగిత సత్యనారాయణ, కడలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గంగలకుర్రు అగ్రహారంలో సన్మానం

అంబాజీపేట, జనవరి 17: మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే ఏకాదశ రుద్రుల ప్రభల ఉత్సవాన్ని ప్రపంచ నలుములలా విస్తరించేలా కృషిచేసిన శివకేశవయూత్ సభ్యులకు, అర్చకులకు ప్రభల ఉత్సవ నిర్వాహకులు, నిర్మాణదారులకు గంగలకుర్రు అగ్రహారం పెదపాలెంలో ఘనంగా సత్కరించారు. ప్రధాన నరేంద్రమోదీ, శృంగేరి పీఠాధిపతులు, ఢిల్లీల్లో జరిగిన పేరెడ్‌లో ఏకాదశ రుద్రుల శకట ప్రదర్శన ఏర్పాటులో కృషిచేసిన వారందరికీ పెదపాలెంలో సభ్యులు ఘనంగా సత్కరించారు.

నిత్యావసరాలు పంపిణీ

మామిడికుదురు, జనవరి 17: మొగలకుదురులోని బడుగువారిపేటలో మంగళశారం జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లుకోల్పోయిన బాధిత కుటుంబానికి జనసేన నాయకులు సాయం అందించారు. బాధితులకు బియ్యం, కాయగూరలు, నిత్యావసరాలు అందించిప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. పోతు కాశి, మద్దింశెట్టి బుజ్జి, గనశాల దీపిక, కండేళ్ల వెంకటేశ్వరరావు, మెడబాల రామారావు, మామిడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పనపల్లిలో స్వచ్ఛత అభయాన్

మామిడికుదురు, జనవరి 17: మండలంలోని అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానంలో బీజేపీ నాయకులు స్వచ్ఛత అభయాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దేవస్థానం లోపల భాగాన్ని నీటితో శుభ్రపరిచారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీవేమా, ఓబీసీ మోర్చ కన్వీనర్ పసుపులేటి మహలక్ష్మీరావు, చెల్లింగి త్రినాధరావు, కోటిపల్లి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంటకాలాన్ని కుదించుకోవాలి: కలెక్టర్

ముమ్మిడివరం, జనవరి 17: పంటకాల్వల మరమ్మతులు, పూడికతీత పనులకు వీలుగా రైతులు పంట కాలాన్ని కుదించుకోవాలని కలెక్టర్ హిమాన్షుశుక్లా సూచించారు. బుధవారం ఆయన అనాతవరం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. మాగాం-అయినాపురం, మాగాం-సీహెచ్ గున్నేపల్లి కాల్వల మరమ్మతులకు క్లోజర్ సమయం ఎక్కువగా ఉండేలా రైతులు సహకరించాలన్నారు. తక్కువ కాలపరిమితి వరి వంగడాలను సాగు చేయడం ద్వారా క్లోజర్ సమయం పెంచడానికి వీలుపడుతుందన్నారు. ఒక్కొక్క కాల్వకు 40 నుంచి 50 లక్షల రూపాయల వరకు మరమ్మతు పనులకు వెచ్చించనున్నట్టు తెలిపారు. రబీకిఎరువుల నిల్వలు, ఈక్రాప్ బుకింగ్ వివరాలపై ఆరా తీశారు. జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు, ఏడీఏ వెంకటరామారావు, ఏవో ఎస్.ప్రశాంత్‌కుమార్, తహసీల్దార్ సీహెచ్ విజయశ్రీ, డీటీ ఎడ్ల రాంబాబు, వీఆర్వో వి.ఉషారాణి, రైతులు సాయి,సూర్యకుమార్, సుబ్రహ్మణ్యం, ఈశ్వరదత్తు, ధర్మారావు, గ్యాల్వనాథ్‌లు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

సర్వే ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అమలాపురంటౌన్, జనవరి 17: సర్వే ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ వాసా దివాకర్, సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి సాయిబాబు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

రావులపాలెం, జనవరి 17: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు పెద్దఎత్తున తరలి వెళ్లాలని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కప్పల శ్రీధర్ పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం సీఎం జగన్ ఆవిష్కరిస్తారన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

కాట్రేనికోన, జనవరి 17: నవభారత్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు ట్రస్టు ఫౌండర్ అంగాడి రేవతి బహుమతులందించారు. విన్నర్ అయినాపురం జట్టుకు రూ.30 వేలు, రన్నర్ పల్లం జట్టుకురూ.15వేలు అందించారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

కె.గంగవరం, జనవరి 17: భట్లపాలికలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ నూకపెయ్యి ఈశ్వర్ కుటుంబాన్ని వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్ పరామర్శించారు. జడ్పీటీసీ ఓలిశెనేని శ్రీవరలక్ష్మి రాజ్‌కుమార్, సర్పంచ్ యలమంచిలి పద్మావతి సత్యనారాయణ ఉన్నారు.

గ్రామాలభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలి

ముమ్మిడివరం, జనవరి 17: గ్రామాల సమగ్రాభివృద్ధికి ఈ గ్రామ్ స్వరాజ్ వెబ్‌సైట్‌లో ప్రణాళిక రూపొందించుకుని జనవరి నెలాఖరులోపు అప్‌లోడ్ చేసుకోవాలని నోడల్ అధికారి ఎ.రాంబాబు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 2024-25 సంవత్సరానికి సంబంధించి పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక, బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో పంచాయతీ కార్యదర్శులు ఫెసిలిటేటర్స్‌గా, ఫ్రంట్‌లైన్ వర్కర్స్‌గా సచివాలయ ఉద్యోగులు ఉంటారన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి వాటిని ఏయే పనులకు ఉపయోగించాలని, ఎలా ఆమోదం పొందాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ప్రణాళిక రూపొందించుకోవడంపై అవగాహన కల్పించారు. ఎంఈవో బొజ్జా రమణశ్రీ, ఎలక్ట్రికల్ ఏఈ శివాజీ, హౌసింగ్ ఏఈ డి.వేణు, ఏవో ఎస్.ప్రశాంత్‌కుమార్, ఏపీఎం కేవీ ప్రసాద్, సర్పంచ్‌లు మట్టపర్తి సత్యనారాయణ, నిమ్మితి చిరంజీవి, కొప్పిశెట్టి కృష్ణమూర్తిలతో పాటు పంచాయతీ కార్యదర్శులు, గ్రామసచివాలయ సిబ్బంది, మండలపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

రజత నక్షత్ర హారతి సమర్పణ

ఆత్రేయపురం, జనవరి 17: ర్యాలి జగన్మోహినీకేశవస్వామికి గ్రామానికి చెందిన కోదాటి కృష్ణసాయినాథ్-సత్యసాయిపావని దంపతులు 1.335 కిలోలతో రూ.1.10లక్షలు విలువైన వెండి నక్షత్ర హారతి చేయించారు. బుధవారం స్వామివారికి సమర్పించగా సంప్రోక్షణ అనంతరం వినియోగించారు. దాతలకు ఆలయ ఈవో కృష్ణచైతన్య స్వామివారి చిత్రపటం అందజేశారు.

ఆందోళనకు పలువురి సంఘీభావం

యానాం, జనవరి 17: బకాయి జీతాలు చెల్లించాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది చేస్తున్న ఆందోళనకు పలువురు సంఘీభావం తెలిపారు. స్థానిక కొండమూరి శ్రీహరి కుసుమకుమార్ తదితరులు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం స్పందించి బకాయి జీతాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ తీర్థ్

ఆత్రేయపురం, జనవరి 17: అయోధ్య రామ మందిరం కల సాకారం కావడంతో ర్యాలి ఆంజనేయస్వామి గుడిని స్వచ్ఛ తీర్థ్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ అయిన విల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గాలి బుడగలతో అంగన్‌వాడీల నిరసన


మామిడికుదురులో గాలి బుడగలతో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

మామిడికుదురు, జనవరి 17: డిమాండ్లను పరిష్కరించాలని అంగన్‌వాడీలు బుధవారం గాలిబుడగలతో వినూత్నంగా నిరసన తెలిపారు. 37 రోజులుగా తాము నిరసన కార్యక్రమం చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

మండపేట: అంగన్‌వాడీల సమ్మె బుధవారం నాటికి 37వ రోజుకు చేరింది. అంగన్‌వాడీలు కోటి సంతకాలు సేకరణకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును కలిసి సంతకాన్ని తీసుకున్నారు. సమస్యలను వేగుళ్లకు వివరించారు. సమ్మెకు టీడీపీ మద్దతు ఉంటుందని వేగుళ్ల చెప్పారు. వేగుళ్లను కలిసిన వారిలో అంగన్‌వాడీలు రాణి, పద్మ, దేవి, ఆదిలక్ష్మి వున్నారు.

రామచంద్రపురం: షోకాజ్ నోటీసులకు, ఎస్మాలకు భయపడేది లేదని, డిమాండ్ల సాధనకు ఎన్ని రోజులైనా పోరాడతామని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 300మంది అంగ న్వాడీలు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన దీక్షలు ప్రారంభించారు. సంతకాలు సేకరించారు. షోకాజ్ నోటీసులకు టెంట్‌లోనే అంగన్వాడీలు సమాధానాలు రాసి ఐసీడీఎస్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి సీడీపీవో వరాహలక్ష్మికి అంద జేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూకల బలరాం, అంగన్వాడీ నాయకులు వి.వీరలక్ష్మి, సూర్యకుమారి, విజయలక్ష్మి, శ్రీదేవి, జహారా, వెంకటరత్నం, గొంతీదేవి, వీరవేణి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు

ఆత్రేయపురం, జనవరి 17: ముక్కనుమ సందర్భంగా లొల్ల, వాడపల్లి బాలవికాస్ చిన్నారులు సర్వదేవతా స్వరూపాలతో ఏర్పాటుచేసిన బొమ్మలకొలువు ఆకట్టుకుంది. చిన్నారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలరించాయి.

గాడ్ జన్మదిన వేడుకలు ప్రారంభం


పీఠంలో సుదర్శన హోమం నిర్వహిస్తున్న దృశ్యం

రాయవరం, జనవరి 17: వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి గాడ్ 88వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గాడ్ కుమార్తె సత్యవెంకట కామేశ్వరి జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక అలంకరణ జరిపి పూజలు చేశారు. తిరుపతికి చెందిన వైఖానస పండితుడు సాయి ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహస్వామికి అభిషేకాలు, అర్చనలు, మహా సుదర్శన హోమం, పూర్ణాహుతి జరిపి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం తమిళనాడు రాష్ట్రం తిరుత్తణి ఆలయానికి చెందిన అర్చకులు గురుకుల్ ఆధ్వర్యంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి అభిషేకాలు, అర్చన, కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పీఠాధిపతి గాడ్ మాట్లాడుతూ సుదర్శనహోమం, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం విశిష్టతను వివరించారు. గూడూరుకు చెందిన ఆధ్యాత్మికవేత్త కోట సునీల్‌కుమార్, అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, పీఆర్వో బాబి, విజయదుర్గా సేవాసమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, కామేశ్వరి, బలిజేపల్లి రమ, పెద్దపాటి సత్యకనకదుర్గ భక్తులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.1.16లక్షలు విరాళం

ఆత్రేయపురం, జనవరి 17: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామిని బుధవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,28,192 లభించినట్టు ఈవో సత్యనారాయణరాజు తెలిపారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి రావులపాలేనికి చెందిన కోనాల ప్రభాకర్‌రెడ్డి- సుశీలదంపతులు రూ.1,00,116, వాడపల్లికి చెందిన మీసాల పవన్‌కుమార్ రూ.20,116 సమర్పించారు.

భీమేశ్వరస్వామివారి అన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్రాక్షారామ, జనవరి 17: ద్రాక్షారామ భీమేశ్వరస్వామివారి అన్నదాన ట్రస్టుకు కాకినాడకు చెందిన విశ్రాంత అగ్నిమాపకదళ అధికారి కె.సూర్య అప్పలస్వామి, వీరాఘవమ్మ దంపతులు రూ.1,00016 విరాళాన్ని ఈవో పి.టి.వి.సత్యనారాయణకు అందజేశారు.

వైద్య ఖర్చులకు అక్షయ సేవా సంస్థ సాయం

రావులపాలెం, జనవరి 17: పి.గన్నవరం మండలం ఊడిమూడికి చెందిన విళ్ల తేజశ్రీ సత్యలక్ష్మి మూడేళ్ల పాప బ్రెయిన్‌ట్యూమర్‌తో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న అక్షయసేవా సంస్థ ద్వారా రూ.10వేలు, సభ్యులు డి.విజయ్ రూ.5వేలు, పి.పురుషోత్తం రూ.1,000, ఎం.లత రూ.1,000.. మొత్తం రూ.17వేలను బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు

రామచంద్రపురం, జనవరి 17: ఈనెల15 నుంచి ఫిబ్రవరి 14 వరకు ఆర్టీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం డిపోలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామచంద్రపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. రోడ్డు భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాద రహితంగా డ్రైవింగ్ చేయు విధానాలు గురించిడ్రైవర్లకు సూచనలు చేశారు. సమావేశంలో డిపో డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది, ప్రయాణికులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

రావులపాలెం, జనవరి 17: రావులపాడు శివారు మల్లాయిదొడ్డి సెంటరు సమీపంలో రహదారి పక్కన 30ఏళ్ల వయసు గల ఓ వ్యక్తి ఈనెల8న గాయాలతో పడి ఉన్నాడు. ఆ సమయంలో అతడిని 108లో కొత్తపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఆ వ్యక్తి ఊరు, పేరు, ఆచూకీ ప్రస్తుతానికి తెలియలేదని, కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

లాకుకు తలుపు ఏర్పాటు చేయాలి

మామిడికుదురు, జనవరి 17: నగరంలోని ప్రధాన పంటకాలువలో గల లాకుకు తలుపు ఏర్పాటు చేయాలని రైతులు బుధవారం నిరసన తెలిపారు. ఈ తలుపులు లేకపోవడం వల్ల సాగునీరు పంట పొలాలకు అందడంలేదన్నారు. ఈతలుపు ఏర్పాటు చేస్తే 200 ఎకరాల వరకూ సాగునీరు సక్రమంగా అందుతుందని, వెంటనే అధికారులు తలుపు ఏర్పాటు చేసి రైతులు కష్టాలు గట్టెక్కించాలని రైతులు కోరారు.

మల్లాడిని కలిసిన ఎస్ఎస్‌పీ చైతన్య


మల్లాడి కృష్ణారావును సత్కరిస్తున్న దృశ్యం

యానాం, జనవరి 17: పుదుచ్చేరి పోలీస్‌శాఖకు చెందిన సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఐపీఎస్ అధికారి నర్ర చైతన్య బుధవారం యానాంలో పర్యటించారు. రెండు రోజుల పర్యటనకు యానాం వచ్చిన ఆయన పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇరువురు శాలువాలతో సత్కరించుకున్నారు. ఈసందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో యానాం సీఐ షణ్ముగం, ఎస్ఐలు శేరు నూకరాజు, కట్టా సుబ్బరాజు, పువ్వల వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎస్ఐకు తీవ్రగాయాలు

ఆత్రేయపురం, జనవరి 17: ఆత్రేయపురం ఎస్ఐగా పనిచేసి ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న సీహెచ్ సుధాకర్ మంగళవారం అమలాపురంలో విధులు ముగించుకుని ఆత్రేయపురం బైక్‌పై బయల్దేరాడు. లొల్ల లాకుల సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయమైంది. స్థానికులు ఆయన్ను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సుధాకర్ కుమారుడు ప్రణుత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కిరణ్‌కుమార్ చెప్పారు.

సహకార జీవో అమలు చేయాలి

అల్లవరం, జనవరి 17: సహకార సంఘాల జీవో నెం.36 అమలు చేయాలని, సహకార ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని యూనియన్ రాష్ట్ర సభ్యుడు కె.తిరుమలకుమార్ కోరారు. అల్లవరంలో సీఈవో కొమ్మూరి సత్తిబాబు అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. ఉద్యోగ విరమణ వయస్సు 62ఏళ్లకు పెంచాలని, ఉద్యోగుల సమస్యలను తీర్చాలని కోరారు. ఎం.నరసింహమూర్తి, వాసంశెట్టి గంగాధరం, వి.సత్యనారాయణ, సత్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

అమలాపురం

వెంకటరామ	: గుంటూరు కారం
వెంకటరమణ	: సైంధవ్
శ్రీలలిత	: గుంటూరు కారం
శేఖర్ స్క్రీన్-1	: హనుమాన్
శేఖర్ స్క్రీన్-2	: నాసామిరంగ
రమా	: గుంటూరు కారం
గణపతి	: నాసామిరంగ
వెంకటపద్మావతిస్క్రీన్-1	: గుంటూరు కారం
వెంకటపద్మావతి స్క్రీన్-2	: సలార్

నిధులు లేవు.. అభివృద్ధి ఎలా!

మామిడికుదురు, జనవరి 17: పంచాయితీల్లో నిధులే లేవు ఇక గ్రామాల అభివృద్ధి ఎలా అని పలువురు సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. మామిడికుదురు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక సమావేశం బుధవారం ఎంపీడీవో కె.వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ పంచాయతీలో ఉన్న నిధులన్నీ ప్రభుత్వం ఖర్చు చేసిందని, నిధులు లేనప్పుడు గ్రామాలను ఎలా అభివృద్ధి చేయాలని ప్రశ్నించారు. మొదట పంచాయతీలకు చెల్లించాల్సిన నిధులు చెల్లించి అనంతరం అభివృద్ధి ప్రణాళికలు చేయాలని సూచించారు. నిధులే లేకుండా అభివృద్ధి ప్రణాళికలు ఎందుకని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.వనజాకుమారి, ఏవో కె.వెంక టేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక ద్వారా పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

అల్లవరం, జనవరి 17: ప్రణాళిక ద్వారా పంచాయతీలలో అభివృద్ధిపై ఎంపీడీవో కృష్ణమోహన్ ఆధ్వర్యంలో అల్లవరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. గ్రామపంచాయతీల పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. అభివృద్ధి లక్ష్యాలు మెరుగుపడేలా అందరూ కృషిచేయాలన్నారు. మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు సాధనాల వెంకట్రావు, దాకారపు చిరంజీవిరావు, ఎంపీటీసీ పులుసుగంటి రాజేశ్వరి, ఈవోపీఆర్డీ ఎన్‌వీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.